### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 139

# వధువు యొక్క రూపాంతరమును గూర్చిన మర్మము

(Mystery of The TranforMation Of The Bride)

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈలోక మర్యాదను అనుసరించక ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగునట్లు వలన రూపాంతరము పొందుడి" (రోమా 12:1-2).

దేవుని ప్రవక్త ఏమి చెప్పాడో విందాము:

మనమందరము చేయవలసినదేమనగా మనము ఈలోక మర్యాదను పాటించక, ఉ త్తమమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తము చేయుటకు మీమనస్సు మారి నూతన పర్చుబడవలెను. ఇప్పుడు, మనము రక్షించబడియున్నాము. మనము ఉన్నరీతిగా, మరియు మనము పరిశుద్ధాత్మతో నింపబడియున్నాము. మనము కలిగియున్న రీతిగా, ఇప్పుడు క్రీస్తులోని మనస్సు మనలోనూ యుండవలసియున్నది. అట్లు మనము ఈజీవన సంబంధమైన సహజకార్యముల నుండి రూపాంతరము పొంది, ఆయన వాక్యము ద్వారా అనగా రూపాంతర పర్చు ఆయన ఆత్మ ద్వారా దేవుని పరిపూర్ణ చిత్తమును చేయుటకు మనము దేవునిలో బడవలసియున్నది.

"మీరు ఈలోక మర్యాదను పాటించక, మీమనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి". అని మనము చదివాము (రోమా 12:1-2). ఒకప్పుడు విలువైనది. అని నీవు తలంచిన సంగతులను, ఒక ప్రక్కనపెట్టి, ఒకప్పుడు విలువైనది అని నీవు తలంచిన సంగతులను, ఒక ప్రక్కనపెట్టి, ఒకప్పుడు నీవున్న స్థితిలోనుండి, ఇప్పుడు ఉన్న స్థితిలోనికి, మరొక దానిలోనికి నీవు రూపాంతరము చెందియున్నావు.

నీ మనస్సు మారి నూతన మగుట వలన ఇది జరిగినదని నీవు ఋజువు చేయుదువు... ఉత్తమమును, అనుకూలమును, మరియు పరిపూర్ణమైన దేవుని చిత్తము".

ఓ, దానిని ఎలా చేయాలో, అదే మనమంతా ఎరుగవలసియున్నది. చూశారా? మనము ఇక్కడ ఉన్నాము, మనము ఆయనను ప్రేమించుచున్నాము, ఆయన మనలను రక్షించాడు. ఇప్పుడు మనము ఏమిచేయాలో మనము తెలుసుకోవాలి. ఈదినమున

కొంచెము పైకి లేచుటకు, ఒక అడుగు ముందుకు వేయుటకు మనము ప్రయత్నించుచున్నాము. కొన్నిసార్లు అలాంటి మనము తాకవలసియున్నది... అది బయటకు ఎలా వుంటుందో మనము చూచు వరకు మీరు కొంచెము ఆగండి.

ఇప్పుడు, 'రూపాంతరము చెందుట' అను మాటను నిన్న నేను డిక్షనరిలో చూశాను. నేను మూల వాక్యము కొరకు చూస్తున్నప్పుడు, నేను అక్కడకు రావలసిన సమయమే. మర్చిపోయాను. ఆమూలవాక్యమును (లేఖనమును) నేను కనుగొన్నాను. డిక్షనరీలో అది ఈవిధముగా చెప్పబడినది. 'మార్పు చెందుట' అది వున్న పూర్వపు స్థితి నుండి మార్పుచెందుట, వేరుగా చేయబడుట లేక రూపాంతరము చెందుట' అని అర్ధము దాని గుణము మరియు సమస్తము మార్పు చెందుట. అదే రూపాంతరము చెందుట.

నేను ఈ ఉదయమున ఆదికాండము 1వ అధ్యాయము గూర్చి ఆలోచించు చున్నాను. ఈభూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను, చీకటి అగాధ జలములపైన కమ్మియుండెను, అది పూర్తిగా అస్థవ్యస్థముగా వున్న స్థితి. ఆస్థితిలో ఈ లోకము ఉండియుండగా, దేవుని ఆత్మజలములపైన అల్లాడుచుండెను, ఇప్పుడు ఒక అస్తవ్యస్థమైన స్థితినుండి ఒక్క చక్కని ఏదేను తోటగా పూర్తి చిత్రము మారిపోయినది. ఆదేవుని రూపాంతరపరుచు శక్తి, ఏమీలేని దానిని తీసుకొని దానిలోనుండి ఒక అద్భుతమైనదానిని చేయును, అది దేవుని రూపాంతరపరుచు శక్తి మరియు దేవుడు ఆగొప్ప అస్థవ్యస్థముగా ఉన్నచీకటిని తీసుకొని, తన వాక్యము ద్వారా దానిని ఒక చక్కని ఏదేను తోటగా రూపాంతరము చేసెను. ఈరీతిగానే మనమును రూపాంతరము చెంది యున్నాము. దేవుని వాక్యము ద్వారా 'వెలుగు కలుగును గాక', అని దేవుడు చెప్పినప్పుడు, ఆసృష్టిరాశిలో నుండి, సూర్యునిచుట్టూ ఒకటి ఉనికిలోనికి వచ్చియున్నది. అది సూర్యుని చుట్టూ తిరుగుట ప్రారంభించినది, మరియు అది ఒక ఏదేను తోటగా మారినది. కారణము అది దేవుని వాక్యమునకు లోబడియున్నది. అది దేవుని పరిపూర్ణ చిత్తమును నెరవేర్చియున్నది. ఏలయనగా అది ఒక అస్థవ్యస్థమైన స్థితి నుండి ఏదేను తోటగా, దేవుని వాక్యము ద్వారా రూపాంతరము చెందియున్నది.

ఇప్పుడు దేవుడు, ఈ అద్భుతమైన విత్తనములను నాటియున్నాడు. అనగా తనవాక్యమును పలికియున్నాడు. అది ఈరీతిగా ఉండవలెను. ఈచెట్టు ఈరీతిగా ఉండవలెను. ఇది ఈరీతిగా ఉండవలెను. సమస్తమును పరిపూర్ణముగా ఉన్నది. అది చక్కగా వున్నది. మరియు ఆయన ప్రతి విత్తనము ఎలా ఉండవలెనో వాటికి ఆజ్ఞాపించియున్నాడు. దేవుని వాక్యముచేత పలుకబడినట్లు, ఏవృక్షములో ఏరకమైన జీవము యుండవలసినదో, ఆరీతిగా చెట్లు తమ్మును తాము రూపాంతరము చేసికొనునట్లు, అవి ఎలా ఉండవలెనో, ఆవిత్తనములలో ప్రతి విత్తనమునకు ఆయన ఆజ్ఞాపించి యున్నాడు. అది ఒక సింధూరచెట్టుయై యున్నట్లయితే, అది ఒక సింధూరచెట్టును

ఉత్పత్తిచేయవలసియున్నది. అది ఒక ఈతచెట్టుయై యున్నట్లైతే అది ఒక ఈతచెట్టును ఉత్పత్తి చేయవలసియున్నది.

కారణము ఆగొప్ప సృష్టికర్త తనవాక్యమును మాత్రమే పంపియున్నాడు. మరియు ఎన్నడైనా నిజమైన విత్తనము రూపించబడుటకు ముందు అక్కడ వాక్య విత్తనము వున్నది. చూశారా! అదృశ్యమైన వాటినుండి ఆయన లోకమును చేసియున్నాడు (హెబ్రీ 11:3).

చూశారా! తన వాక్యము ద్వారా ఆయన లోకమును చేసియున్నాడు. దేవుడు ప్రతిదానిని ఉనికిలోనికి పలికియున్నాడు. ఆయన దేవుడుగా, సృష్టికర్తగా, అన్నిటిని ఉ నికిలోనికి మాట్లాడియున్నాడు. అప్పుడు అది సంపూర్ణమైన ప్రపంచమైయుంటుంది. అది ఒక చక్కని

స్థలమైయున్నది. అది భూమిమీద వున్న ఒక నిజమైన యథార్థమైన పరదైసుయైయున్నది.

మరియు ప్రతిది దాని జాతిని ఉత్పత్తిచేయుటకు నియంత్రణ క్రిందవున్నది... ఆయన భూమిలో విత్తనమును ఉంచినప్పుడు, అది ఏరీతిగా వున్నదో ఆవిత్తనము, దానిలో లోపటవున్న జీవించే శక్తి ద్వారా ఒక విత్తనము నుండి ఒక చెట్టుగా దానిని రూపాంతరము చేస్తుంది. ఆయన రూపాంతర పరుచుశక్తి... ఇప్పుడు విత్తనము ఎలా ఉండవలెనో, అది అలాగునే యుండునట్టి మూలములను ఆవిత్తనములో అక్కడ దేవుడు వుంచియున్నాడు. ఆవిత్తనము తన సరియైన స్థితిలో నిలిచియున్నంత వరకు ఆవిత్తనము ఖచ్చితంగా ఎలా ఉండవలెనని ఆయన చెప్పాడో, అది అలాగేవుంటుంది. అది ఆరీతిగానే వుండవలసియున్నది. ఏలయనగా ఆయన దానిని ఆరీతిగా చేసియున్నాడు. ఆయన ఒక మార్గమును చేసియున్నాడు. అదేమనగా ఏదైనను ఆయన వాక్యక్రమములో ఆయన ఏర్పరచిన మార్గములలో నిలచివున్నపుడు, అవి ఆయన వాక్యము ఏరీతిగా అది వుండవలెనని చెప్పియున్నదో దానినే అది ఖచ్చితముగా ఉత్పత్తి చేయవలసియున్నది.

అది సరైనస్థితిలో ఖచ్చితముగా ఉంచబడినట్లయితే, అది అక్కడనుండి కదలలేదు. కాబట్టి అది ఆరీతిగా వుండవలెనని, సమస్తమును ఆయన తన కుమారుని భాధ్యతయందు వుంచెను. అప్పుడు దేవుడు అన్నాడు, అంతా చక్కగా ఉన్నది, కాబట్టి నేను విశ్రాంతి తీసుకొంటాను (ఆది 1:31, 2:1-3) అది ఉండవలసిన రీతిగా, అనగా నేను కోరినట్లుగా, ఆ విత్తనములలో విత్తనము, ఒక జాతిగా ప్రతి దానంతట అదే ఉత్పత్తి చేయు రూపాంతరపరుచు శక్తిని ఆవిత్తనములు కలిగివున్నాయి. అది తప్పక ఆరీతిగానే వుండవలసియున్నది. కారణము అవి ఏరీతిగా వుండవలెనని నేను కోరియున్నానో, ఖచ్చితముగా అదేరీతిగా వాటంతట అవే తమ్మును తాము ఉత్పత్తిచేసుకొనుటకు, ఇప్పుడు వాటికై అవి మూలములను కలిగియుండనట్లు ప్రతి విత్తనమునకు నేను రూపాంతర పరుచు శక్తిని ఇచ్చియున్నాను.

ఇప్పుడు మరొకసారి. రూపాంతరము అనగా ఏమిటి? మనము దానిని ఎలా పొందగలము? ఏది రూపాంతరము చేస్తుంది? తన వాక్యమైయున్న ఆత్మ ద్వారా దేవుడు

రూపాంతరము చేస్తాడు (యోహాను 6:63).

ఆయన తన విత్తనమును నాటును. దానిపై తన ఆత్మను క్రుమ్మరించును. అది తన జాతిని ఉత్పత్తి చేయును. పరిశుద్ధాత్మ వాక్యమును విత్తనమును రూపాంతరము చేసి దాని జాతిని ఋజువు చేయును.

నీవు ఏజాతి విత్తనమైయున్నావో, నీలోపలయున్నదో దానినే అది చూపుతుంది. నీవు లోపల ఏమైయున్నావో, అదే బయటకు కనపబడుతుంది. నీవు దానినుండి ఏమాత్రము దాగలేవు. ఆచెట్టు ఏమైయున్నదో ఆరీతిగా కాక, మరొక దానిగా నీవు దానిని చేయలేవు. చూశారా, అది ఆరీతిగానే ఉండబోవుచున్నది. దానిలోపలవున్న విత్తనములనే పరిశుద్ధాత్మ. రూపాంతరము చేయను. అది ఏజాతి విత్తనమైయున్నప్పటికీ ఫరవాలేదు, దానిని అది మొలకెత్తించును. అది చెడ్డదైతే, అది చెడ్డదానినే మొలిపిస్తుంది. అది ఒక వేషధారియైతే, అది ఒక వేషధారినే కనును. అది నిజమైన వాక్యమైతే, అది ఒక నిజమైన దేవుని కుమారుని, కుమార్తెని ఉత్పత్తి చేస్తుంది. (ఆలోచనా పరుని వడపోత సాధనము ద్వారా) విత్తనము పైకి వచ్చినప్పుడు అది వడపోత సాధనము గుండా వస్తుంది. అవి ఒక దేవుని కుమారుని, మరియు ఒక దేవుని కుమార్తెను ఉత్పత్తి చేస్తుంది.

ఆయన ఎరిగియుండి.. ఆయన మాట్లాడిన తరువాత, జరిగిన గొప్ప కార్యములన్నిటి తరువాత, ఆయన విశ్రాంతి తీసుకొన్నాడు. సమస్తమూ నియంత్రణలో వున్నవి.. ఆయన విత్తనము ఆయన వాక్యమైయున్నది. ఆయన వాక్యము విత్తనమైయున్నది. (లూకా 8:11) అది విత్తనమైయున్నదని యేసు చెప్పాడు. మరియు ప్రతిదీ చక్కగా ఉన్నది. కారణము ప్రతి విత్తనము దాని దాని జాతిని మాత్రమే మొలిపించునట్లుగా ఆయన పలికియున్నాడు చూశారా? తమ తమ జాతి ప్రకారము అని, ఆయన వాక్యము చెప్పబడియున్నది.

(ఆది 1:11-12). ఒక ఈతచెట్టు అని ఆయన చెప్పినప్పుడు, ఒక ఈత చెట్టు మరియు ఒక సింధూరచెట్టు కలిపి అని ఆయన భావము కాదు. ఇక్కడ ఒక ఈతచెట్టు అని, అక్కడ ఒక సింధూర చెట్టు అని ఆయన భావము, ప్రతిదీ దాని స్థానములో యున్నది.

ఓ, మనము వాక్యములో ఏభాగమైయున్నామని, కేవలం నేర్చుకొన్నట్లైతే, అది ఏమైయున్నప్పటికీ ఫరవాలేదు, మనయు తప్పక మన స్థానములను తీసుకోవాలి. (1 కొరింథి 12:8, 28-30).

దేవుడు నిన్ను పిలిచిన స్థానమును తీసికొనుటకు, కొన్నిసార్లు ఈభూమిమీద నీకు ప్రియమైన ప్రతిదాని నుండి, నిన్ను నీవు వేరు చేసుకొనవలసియున్నది. నేను ఏమి చెప్పుచున్నానో, నీవు దాని అంతరార్థమును గ్రహించగలవు. చూశారా? దేవుడు క్రీస్తులో నిన్ను పిలచిన స్థానమును తీసికొనుట, కొన్నిసార్లు నీవు చేతులు కలిపే అతి ప్రియమైన వ్యక్తినుండి నిన్ను నీవు వేరు చేసికొనవలయును. చూశారా? దేవుడు ఏమి చేయుచున్నాడు?

నీవు ఇది వరకు వున్న స్థితినుండి నిన్ను రూపాంతరము చేయుచున్నాడు. కొన్నిసార్లు ఒక చక్కని కుటుంబం నుండి (మిన్న) ఒక కుమార్తెను లేక ఒక కుమారుని తీసికొని, ఆయన ఎక్కడో ఉంచుతాడు. అది ఆయన పనిచేయు విధానమైయున్నది. అది ఎంత వెలయైయున్నప్పటికీ, నీ మనస్సును నూతన పర్చుట ద్వారా, దేవుని వాక్యమునకు నిన్ను లోపరుచుటయైయున్నది. చూశారా? ఇవి రానప్పుడు, అది పిలువబడలేదు.

మన విమోచన ఒక తేలికైన సంగతి కాదు. దేవుని కుమారుడు మనకొరకు చనిపోవలసియుండెను. విలువైనవి గొప్ప వెలకు వచ్చును. (1 పేతురు 1:17–20).

దేవుని వాక్యము ఆయన ఆత్మయైయున్నది. (యోహాను 6:63) మరియు ఆయన వాక్యము ఆయన ప్రవక్త యొద్దకు వచ్చును. లోక కార్యములలో నుండి, దేవుని కుమారులుగా మరియు కుమార్తెలుగా, మిమ్మును దేవుని వాక్యమే రూపాంతరము చేయవలసియున్నది (రోమా 8:28–29). మరియు వాక్యము ఈప్రవక్తల ద్వారా మాత్రమే వచ్చును, వారు మాట్లాడియుండగా (ఆమోసు 3:6–7) మరియు అది వాక్యముతో పోల్చబడవలసియున్నది, అది వాక్యమని చూపబడవలసియున్నది. అప్పుడు ఆవాక్యమును నీవు అంగీకరించినపుడు, అది నిన్ను ఒక లోకసంబంధమైన కుమారుని నుండి మరియు ఒక లోకసంబంధమైన కుమార్తెనుండి, నిన్ను ఒక దేవుని కుమారునిగా, మరియు ఒక దేవుని కుమార్తెగా రూపాంతరము చేయును (1 థెస్స 1:4–6).

ఇక్కడ వున్న మిమ్మును చూసుకోండి, ఆ అనుభవమును ఎంతమంది కలిగియున్నారు. మనలో ప్రతిఒక్కరము ఆ ఆనుభవమును కలిగియున్నాము. కారణము అది పలుకబడియున్నది, అది నమ్మబడియున్నది. మరియు వాక్యము వచ్చి హృదయగర్భములోపడియున్నది. (మత్తయి 13:23) మరియు అక్కడ నుండి అది తిన్నగా పెరిగియున్నది. చూశారా? నిన్నే రూపాంతరము చేయుచున్నది. (రోమా 8:28, తీతు 3:4–7) ఒక బేరిపండు చెట్టు, బేరిపండును ఉత్పత్తిచేసినట్లుగానే, ఒక యాపిలు చెట్టు యాపిలు పండును ఉత్పత్తిచేసినట్లుగానే ఆయన వాక్యము ఆయన కుమారులను, కుమార్తెలను ఉత్పత్తిచేయుచున్నది. అది అలాగే వుండవలసియున్నది.

ఒక దినమున ఈలోకము చీకటిలో పడియుండగా, అవ్యక్తముగా యుండగా, దేవుని ఆత్మముందు నిర్ణయించబడిన విత్తనముల మధ్య కదిలెను. ముందు నిర్ణయించబడిన విత్తనము, ముందు నిర్ణయించబడిన దానిని అది రూపాంతరము చేసెను. అది యెషయా 9 : 6–7 ను తీసుకొనెను.

ఇక్కడ ఈమనిషి, తన ప్రజల ముందు నిలబడి ఇలా అన్నాడు. 'ఒక కన్యక గర్భవతి' (యెషయ 7:14) ఓ, కారణము ఏమియు లేదు... కాని మీరు చూడండి, దేవుడు తనంతట తాను మాట్లాడలేదు. ఆయన తన ప్రవక్తల ద్వారా దానిని మాట్లాడెను. "దాని గూర్చి బైబిలులో ఏమియు వ్రాయబడియుండలేదు, కాని ఈప్రవక్త నిలబడి చెప్పాడు.

'ఒక కన్యక గర్భవతి యగును'..... యెషయా 9:6 లో,

'ఏలయనగా మనకు శిశువు పుట్టెను

మనకుకుమారుడు అనుగ్రహింపబడెను.

ఆయన భుజము మీద రాజ్య భారముండును.

ఆశ్చర్యకరుడు ఆలోచన కర్త బలవంతుడైన దేవుడు

నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని

అతనికి పేరు పెట్టబడును'. ఇప్పుడు ఒక కన్యక గర్భవతి అగును. ఆవాక్యము పలుకబడియున్నది. అది ఒక బీజమైయున్నది, ఒక దినమున దానిని అందుకొనుటకు ఒకనేల వుండవలసియున్నది. ఆయన నేలల గుండా వెదికాడు. ఒక్కటి కూడా అక్కడ కనబడలేదు. కాని ఆయన హృదయా నేలల గుండా వెదికాడు. ఒక్కటి కూడా అక్కడ కనపడలేదు. కాని ఆయన హృదయనేలలగుండా వెళ్ళాడు. ఒక్కటి కూడా కనబడలేదు. కాని 800 సంIIల తరువాత, ముందు నిర్ణయించబడిన విత్తనము ఒక నేలను కనుగొనెను. మరియు ఆమె ఎదుగుటకు ఆరంభించినది.

ఈదినమునకు వెలుగు తెచ్చుటకు, ఈదినము యొక్క సంఘములోని ముందు నిర్ణయించబడిన విత్తనములకు వెలుగు ఇచ్చుటకు, ఆయన సన్నిధిలో దేవుని కుమారులుగా, కుమార్తెలుగా రూపాంతరము చేయుటకు, దేవుని ఆత్మ యేసు మీద దిగినది. మరియు ఆయనను కల్వరి యొద్దకు పంపినది (యోహాను 19 : 17-30).

నీవు బైబిలు యొక్క వర్తమానమును నమ్మినట్లైతే, ఈదినము యొక్క ప్రస్తుత వర్తమానమును, దాని యొక్క ఋజువును... నీవు ఇక్కడ కూర్చున్న కారణమేమంటే, నీవు ఇక్కడ కూర్చొనుటకు నీవు ముందుగానే నిర్ణయించబడ్డావు. లేనియెడల నీవు ఇక్కడ వుండేవాడవు. కాదు. మీలో కొందరు వీధులలో త్రాగిపడియుండేవారు. మరియు కొందరు మీ పొరుగువాని భార్యచుట్టూ పరిగెడుతూ వుండేవారు, స్త్రీలైనా మీరు మరొక స్త్రీ భర్తవైపు పరిగిడుతూ ఉ ండేవారు, లేక అలాంటి కార్యములు చేస్తూ ఉండేవారు, చూశారా? నీవు దానికి సహాయపడలేవు. నీవు ఒక తండ్రిని కలిగియున్నావు, ఆయన దేవుడైయున్నాడు, మరియు నీవు ఆయన విత్తనమైయున్నావు (మత్తయి 13:37-38),

నీవు ఆయనలో ఒక తలంపుగా అక్కడ వున్నావు. ఇప్పుడు నీవు ఆయనతో సహవాసము చేయకలుగు వ్యక్తియైయున్నావు. చూశారా? అదిలో నీవు నీతండ్రులతో యున్నట్లుగానే, కాని ఇప్పుడు మీరు కుమారులు మరియు కుమార్తెలైయున్నారు, కాబట్టి మీ తల్లిదండ్రులతో సహవాసము చేయగలరు. అలాగుననే, ఇప్పుడు మనము దేవుని కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము. మన తండ్రితో సహవాసము

చేయగలము. (దేవునితో) చూశారా, ఇది ఎంత చక్కగా వున్నదో, మీరు దానిని ఇష్టపడ్డారా? అప్పుడు నీవు ఆయన వలె మారతావు. మనము కుమారులమైయున్నట్లైతే, అప్పుడు మీ గుణలక్షణములన్నియు, ఆదినుండియే ఆయన రూపములో వున్నవి.

గుర్తుంచుకొండి, ఆది నుండియే నీవు ఆయనలో యున్నట్లైతే, దేవుడైన యేసు, వాక్యము శరీరధారియై మనమధ్య నివశించెను (1 యోహాను 1:1-3, 14), అప్పుడు, నీవు ఆయనలో యుండి, ఆయన పొందిన అవమానములలో నీవు ఆయనతో కూడా నిలబడియున్నావు. నీవు ఆయనలో, ఆయనతో కల్వరిలోనికి వెళ్ళావు. నీవు ఆయనలో చనిపోయియున్నావు. నీవు ఆయనలో లేచియున్నావు. మరియు ఇప్పుడు పరలోక స్థలములో ఆయనతోపాటు కూర్చుండ పెట్టబడియున్నావు (ఎఫెసీ 2 : 4-6).

మరియు ఈ అవ్యక్తమైన అధునాతన శాస్త్రీయ ఏదేనులో, నాగరికత, సైన్సు, విద్య మరియు ఈ అధునాతన మురికిలో మనము జీవించుచున్నాము. మనము దీనినుండి లేస్తాము. 'మరియు ఈమాంస వస్త్రము రాలిపోతుంది, ఒక దినమున మనము నిత్యమైన బహుమానము పట్టుకొంటాము. మనము మధ్యాకాశము గుండా వెళ్ళిపోతాము. ఇదంతా సమాప్తమైపోతుంది (1 దెస్సలో 4 : 13, 17). ఏలయనగా దేవుని వాక్యము మన మనస్సు యొక్క అధునాతన ఆలోచనా సరళినుండి, మన మనస్సులను రూపాంతరము చేయును, దేవుని వైపునకు మన ఆత్మలను, మన హృదయములను నూతన పర్చుచున్నది (ఎఫెసీ 4:20-24).

అదే ఆత్మ దానిని మాట్లాడియున్నది, ఇంత వరకు మనలను రూపాంతరము చేసియున్నది, మరియు అది ఆయన సన్నిధికి, ఆయన మహిమలోనికి, మహిమపరచబడిన దేహముతో మనలను తోడుకొని వెళ్ళును. (రోమా 6: 5-6).

మరొకసారి, నీవు ఒకదేవుని కుమారుడువుగా, ఒక దేవుని కుమార్తెవుగా వున్నట్లైతే, అప్పుడు ఆదినుండియే నీవు దేవునితో యున్నావు. నీవు ఆయన గుణలక్షణమైయున్నావు. (గలతీ 4:6) అప్పుడు నీవు అక్కడ యుండియుండకపోతే, నీవు ఎన్నడూ, ఎప్పుడూ యిక్కడ యుండి యుండేవాడవు కాదు.

ఆదియందు దేవునిలో ఆయన కుమారులు మరియు కుమార్తెలు ఉన్నారు. ఇప్పుడు చూడండి, నేను నిత్యజీవమును కలిగియున్నానని నీవంటావు. (యోహాను 5:24) దానిని మనము నమ్ముచున్నాము. మంచిది, ఒకే రూపముగల నిత్యజీవముయున్నది, మరియు ఆనిత్యజీవము దేవుడే. అది ఒక్కటి మాత్రమే నిత్యమైయున్నది. (మరియు నిత్య జీవము దేవుడే). అది దేవుడైయున్నాడు. నీవు నిత్య జీవమును కలిగివుంటే నీలోయున్న జీవము అది ఎల్లప్పుడు యుండియున్నది. కనీసము ఈలోకము (నీలోయున్న) ఏర్పడకముందే నీవు దేవుని యొక్క నడుములో యున్నావు (ఎఫెసీ 1:3-4) యేసు తానే వాక్యంగా

పిలువబడ్డాడు. మరియు యోహాను 1వ అ॥లో ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను, ఆవాక్యము శరీరధారియై మనమధ్య నివశించెను. (యోహాను 1:3,14-18). అప్పుడు నీవు యేసు నడుములోయుండి, ఆయనతోపాటు కల్వరిలోనికి వెళ్ళియున్నావు. నీవు ఆయనతో చనిపోయియున్నావు. మరియు ఆయనతో లేపబడియున్నావు (రోమా 6:4-6). మరియు ఈదినమున ఆయన ఆత్మతో నింపబడిన దేవుని కుమారులుగా, దేవుని కుమార్తెలుగా, ఆయనతోపాటు పరలోక స్థలములో కూర్చుండ పెట్టబడియున్నాము. ఆయనతో చనిపోయి, ఆయనతో లేపబడియున్నాము నిశ్చయముగా.

ఇప్పుడు నీవు ఆయనతో సహవాసము చేయుగలవు. నీవు మునుపు అక్కడయుండలేవు. కారణము నీవు కేవలము ఒక వాక్యముగా ఆయనలో యున్నావు. ఒక విత్తనముగా కాని ఇప్పుడు ఆయన నిన్ను బయలుపర్చియున్నాడు, మరియు ఇప్పుడు నీవు ఆయనతో సహవాసము చేయవలెనని కోరుచున్నాడు. తరువాత ఆయన దిగివచ్చి శరీరధారియైనాడు. అట్లు ఆయన నీతో పరిపూర్ణమైన సహవాసము చేయును. చూశారా! పరిపూర్ణమైన సహవాసము? ఓ ఆది దేవునిలోతైన మర్మములు, ఎంత అద్భుతము, చూశారా! ఆత్మగా. దేవుడు నీతో సహవాసము చేయజాలడు. కాబట్టి దేవుడు మనతోపాటు మానవుడయ్యాడు.

యేసుక్రీస్తు స్వయముగా ప్రత్యక్షపర్చబడిన దేవుడే (రోమా 9:5) కారణము ఆయన కుమారుడై యున్నాడు. ఎందుకంటే ఆయన అద్వితీయుడు. కాని అది కేవలము ఆయన జీవించుటకు ఒక గుడారమైయున్నది. ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు, తండ్రి రొమ్మననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను. (యోహాను 1:18) దేవుడు తన కొరకు ఒక ఇంటిని నిర్మించుకొనెను. ఆయన నివశించుటకు ఒక శరీరమును నిర్మించుకొనెను మరియు నీవు తాకగలుగునట్లు క్రిందికి దిగివచ్చెను. (1తిమోతి 3:16) నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది.

ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను

ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను.

దేవదూతలకు కనబడెను

రక్షకుడని జనములలో ప్రకటించబడెను.

లోకమందు నమ్మబడెను, ఆరోహణుడై, తేజోమయుడయ్యెను, నీవు శరీరమైయుండి. ఆయన శరీరమైయుండి, అప్పుడు నీవు ఆయనతో (ఒకరినొకరు సహవాసము చేయగలవు. కారణము ఆయన దేవుని గుణలక్షణమైయున్న ప్రేమయైయున్నాడు. దేవుడు ప్రేమయైయున్నాడు. (1యోహాను 4:16) అది నిజమేనా? మరియు యేసు దేవుని

గుణలక్షణమైయున్న ప్రేమయైయున్నాడు. మరియు ఆగుణ లక్షణమైన ప్రేమ ప్రదర్శించబడినపుడు అది స్వయముగా దేవుడైయున్నాడు. ఆగుణలక్షణములన్నియు ఆయన మీద వ్రేలాడుచున్నవి. ఆయనలోనికి వచ్చియున్నవి. 'తండ్రి నాకు అనుగ్రహించిన వారందరును నాయొద్దకు వత్తురు' (యోహాను 6:37-44) నిశ్చయముగా, వారు ముందుగా నిర్ణయించబడవలసియున్నది. అది కాని యెడల, నీవు అక్కడ ఉండవు. అది అంతే నిశ్చయముగా.

ఇప్పుడు, మనము సహవాసము చేయగలము. ఆయన వాక్యసంపద ద్వారా, నీవు దానిలో భాగమైయున్నావు. నీవు వాక్యములో భాగమైయున్నావు. కారణము ఆదియందు ఆయన వాక్యమైయున్నాడు, ఇప్పుడు నీవును వాక్యమై యున్నావు.

నిజముగా ముందు నిర్ణయించబడిన విశ్వాసులు వాక్యముతో నిలబడియుంటారు. కారణము వారు ఆవాక్యములో భాగమైయున్నారు. వినండి. నేను చేయగలిగే పని ఒకటున్నది. నా పూర్వికుల గురించి నేను గొప్పలు చెప్పుకొనలేను' అని బ్రదర్ బ్రెన్‌గారు చెప్పుచున్నారు. కాని సోదరుడా, నేను గొప్పలు చెప్పుకొనే ఒక విషయము వున్నది. అది నన్ను విమోచించిన ప్రభువైన యేసు గురించి గొప్పలు చెప్పుకొనుట. ఆయన తన రూపాంతరపరుచు శక్తిద్వార ఒక విత్తనమును ముందు నిర్ణయించాడు. నేను దానిని చూశాను.

ఇప్పుడు నేను ఎవరి కుమారుడను? అవును, నేను ఆయన గురించి గొప్పలు చెప్పుకొనగలను. మరియు నా జీవితములో 33 సంవత్సరములు ఆయన మీద గొప్పలు చెప్పుకుంటూ నేను గడిపియున్నాను. ఆయన మరొక 33 సంవత్సరములు నన్ను బ్రతుకనిచ్చినచో, ఆయన గురించి ఎక్కువ గొప్పలు చెప్పుటకు ప్రయత్నిస్తాను. చూశారా? నేను నా పూర్వికుల గురించి గొప్పలు చెప్పు కొనగలను (హల్లెలూయ), నన్ను విమోచించినవాడు. జీవపు విత్తనాన్ని ఇక్కడ నాటియున్నాడు, మరియు ఈవాక్యమును నన్ను చూడనిమ్ము అన్నాడు, తన ఆత్మను పంపి మరియు అన్నాడు, అది అక్కడ ఉన్నది, దీనిని మాట్లాడుము, అది జరుగుతుంది. దానిని చెయ్యి!! ఓ, ఆయనపై నేను గొప్పలు చెప్పుకొనగలను. ఆయన ఎలా దానిని చేశాడు? తన వాక్య జలములతో మనలను కడుగుట ద్వారా, అనగా వేరు చేయు నీళ్ళు, దానిని మనము వివరించుకుంటే మంచిది (ఎఫెసీ 5:25-27).

నీతో సహవాసము చేయవలెనని ఆయన ఎదురుచూస్తున్నాడు. ఆయన నీకొరకు ఎదురుచూస్తున్నాడు. నీమనస్సును నూతన పర్చుటద్వారా, నిన్ను రూపాంతరము చేయవలెనని ఆయన కోరుచున్నాడు. ఏదో సంఘమునకు లేక ఒక శాఖకు కాదు, కాని తన వాక్యమునకు, నీవు దానిలో భాగమైయున్నావు. ఆ ఆశ నీలోయున్నట్లయితే.

'నీతికొరకు ఆకలి దప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు' (మత్తయి 5:6)

నీవు వున్న మతమనే వికృతములో నుండి నిన్ను బయటకు తెచ్చుటకు, ఆయన తన రూపాంతరపరచు శక్తిని పంపియున్నాడు. ఈవికృతమైన అవ్యక్తస్థితిలో మనము పడియుండగా, పంపియున్నాడు. ఆయన వాక్యమును, నిర్ధారించి, ఋజువుచేసి, నీవు నడుచుచున్న మత సంబంధమైన అజ్ఞానము నుండి నిన్ను బయటకు తెచ్చుటకు, దిగంబరుడవు, గ్రుడ్డి–వాడవు, దౌర్భాగ్యుడవు అని నీవు ఎరుగకున్నావు (ప్రకటన 3:15–18) దేవుడు తన రూపాంతరపు శక్తిని పంపియున్నాడు. స్నేహితులారా, దానిని ఆలోచించండి.

దేవునికి మహిమ అది నాకు ఎంతో మంచి అనుభూతిని కలిగిస్తున్నది. చూశారా? నేను గతములో ఏమైయున్నానో, అది నేను లెక్క చెయ్యను, నేను ఇక్కడకు ఎలా వచ్చానో లెక్కచెయ్యను, మనము ఐక్యతతో, పరిశుద్ధాత్మ యొక్క మాధుర్యముతో, సహోదరిలుగా, సహొదరులుగా కలసి నివశించినపుడు, ఈదినము యొక్క వాగ్దానమును కలుసు కొనుటకు మనము రూపాంతరము చెందగలము.

మరియు దేవుడు దానిని చేయుదునని వాగ్దానము చేశాడో, దానిని ఆయన చేయును. అక్కడ వంకర చేయబడినది ఏదియులేదు, దానితో దేవుడు ఏమియు చేయలేదు. కాని ఆయన తన వాక్యమును నిలబెట్టుకొనును మరియు, ఆయన తన ఆత్మను పంపును. 'యోహొవా అను నేను దానిని కాపు చేయుచున్నాను, ప్రతి నిముషమున నేను దానికి నీరు కట్టుచున్నాను. (యెషయా 27:3–4), ఎవడును వాటిని నాచేతిలో నుండి అపహరింపడు ఎవడును వాటిని నాచేతిలో నుండి అపహరింపడు' (యోహాను 10:27) బైబిలు దానిని చెప్పుచున్నది.

దేవుడన్నాడు, నానిమిత్తమును, సువార్త నిమిత్తమును, ఇంటినైనను, అన్నదమ్ములనైనను, అక్క చెల్లెండ్రనైనను, తల్లిదండ్రులనైనను, పిల్లలనైనను, భూములనైనను విడిచినవాడు. ఇప్పుడు ఇహమందు హింసలతోపాటు నూరంతలగా ఇండ్లను, అన్నదమ్ములను అక్కచెల్లెండ్రను తల్లులను పిల్లలను భూములను, రాబోవు లోకమందు నిత్యజీవమును పొందుదురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను' (మార్కు 10:29–30) స్నేహితుడా, అది వాగ్దానమైయున్నది.

వధువుయొక్క రూపాంతరమును గూర్చిన మర్మమును వివరించవలసినదిగా బ్రదర్ బ్రెన్హాం గారిని అడిగియున్నారు. మీకు తెలుసా, ఆయన వాక్యమును నెరవేర్చుకొనుటకు దేవుడు తన రూపాంతరపరుచుశక్తిని పంపియున్నాడు, మరియు శారా అబ్రహాముల యొక్క పూర్తి దేహమును మార్చివేసియున్నాడు. కారణము దానిని చేయుదునని ఆయన వాగ్దానము చేసియున్నాడు (ఆది 20వ అధ్యా).

వాగ్దాన వాక్యము యొక్క షరతును నెరవేరుటకు, అబ్రహాము మరియు శారా

యొక్క దేహములు రూపాంతరము చేయబడియున్నవి. చూశారా, వారు వృద్ధులైయున్నారు. ఆయనకు 75 ఏళ్ళు, మరియు ఆమెకు 65 ఏళ్ళ ప్రాయములో, అబ్రహాము శారాలు వాగ్దానము పొందియుండిరి (ఆది 15వ అధ్యా) ఆమెకు రురుస్రావము ఆగిపోయినది, ఆమె యవ్వన ప్రాయము నుండి అతడు ఆమెతో జీవించుచుండెను. ఆమె అతనికి సగము సహోదరి. వాగ్దానము నెరవేర్చుటకు, ఆదినము యొక్క వాగ్దానమును కలుసుకొనుటకు, వారిరువురి వృద్ధ దేహములు, ఒక యవ్వనస్థుడు మరియు యవ్వనస్థురాలు వంటి దేహములవలె రూపాంతరము చెందియున్నవి.

అబ్రహాము తనకు వాగ్దానము చేయబడిన వాగ్దాన కుమారుని కొరకు ఎదురుచూచుచుండెను (రోమా 4:16-21) అది నిజమేనా? మరియు సంఘము వాగ్దాన కుమారుని కొరకు ఎదురుచూచుచున్నది. అనగా వధువు (అది నిజమేనా?), వధువు వాగ్దాన కుమారుని కొరకు ఎదురుచూస్తున్నది.

అబ్రహాము మరియు శారాలకు వాగ్దాన కుమారుడు రాకమునుపు, వారిదేహములు మార్పు చెందవలసియున్నవి. అది నిజమేనా? ఆమె బిడ్డను కనుటకు ఎంతో వృద్ధురాలిగా వుండెను. కాబట్టి ఏమి జరిగినది? దేవుడు ఆమెను తిరిగి యవ్వనస్థురాలిగా మార్చెను. మరియు అబ్రహామును కూడా యవ్వనస్థుడిగా మార్చెను. చూశారా? వాగ్దానకుమారుని పొందుటకు వారి దేహములను ఆయన మార్చవలసియున్నది. మరియు ఈదినమునకు వాగ్దానము చేయబడిన వాగ్దాన కుమారుని, మనము జీవించుచున్న ఈదేహములలోనికి మనము పొందలేము, ఈదేహములు పాపమైయున్నవి.

ఈమొదటి మనస్సాక్షి ఈదేహము చూచుట, రుచించుట, స్పర్శ, వాసనచూచుట, మరియు వినుటతో నియంత్రించుచున్నది. మరియు అది మనలను అంతా సందేహముతో పట్టుకొన్నది, మనము తర్కిస్తాము. మరియు ఎంతో చేస్తాము కానీ, ఆనూతనశరీరము, అది తిరిగి జన్మించిన అనుభవము ద్వారా వచ్చినది ఈ మొదటి మనస్సాక్షి కాదు, అది గతించిపోయినది). అది లోపల వున్నదై జీవించుచున్నది. దీనిని గ్రహించినవారంతా ఆమెన్ చెప్పండి.

ఇది బయటవున్న చూచుట, రుచిచూచుట, స్పర్శ, వాసన, మరియు వినుటకాదు, అది కాదు. అది మరణమునకు బద్ధులైయున్నది. మరియు అది మరణించును కాని లోపలయున్న భాగము, లోపలయున్నది, అది చనిపోని వ్యక్తియైయున్నాడు. చూశారా? ఆవ్యక్తి నుండియే నూతన జీవము ఆరంభమగును, ఈనూతన జన్మనుండి మరియు ఆ జీవము చుట్టూ, అది నీ పోలికలో నీవు యున్నట్లుగా మరొక వ్యక్తిని నిర్మించును. మీకు అర్థమయిందా? కాబట్టి నిజానికి అది అక్కడ వున్నది మరియు అది ఏమైయ్యుది. జగుత్తు పునాదికి మనుపే వాగ్దానము చేయబడిన వాక్యమైయున్నది మరియు దాని చుట్టూ ఇది కేవలము ఛాయచిత్రము మాత్రమే ప్రతిబింబించును. అది అసలైన చిత్రము ప్రతిబింబించును. అనగా వాక్యమును. చూశారా? మరియు ఆవాక్యము చుట్టూ శరీరము ఏర్పడుతుంది. శారా ద్వారా జరిగినది. కూడా అదియే.

ఆమె కలిగియున్న ఆ వృద్ధ శరీరము, అనగా ఆమొదటి శరీరము, కుమారుని ఉత్పత్తిచేయుటకు గానూ మార్పుచెందవలసియుండెను. ఆపాత శరీరము దానిని చేయలేదు, ఈశరీరము దానిని చేయలేదు. కాబట్టి కుమారుని పొందుటకు గానూ అది అదే మాదిరిగా , మార్పుచెందవలసియున్నది (1 కొరింధి 15:51-54).

ఇప్పుడు నీలోయున్న శక్తిద్వారా, దేవుడు నిన్ను రూపాంతరము చేయుచున్నాడు. మన మనస్సులను నూతన పర్చుట ద్వారా, ఈలోక సంబంధమైన అల్పమైన మూలపదార్ధముల నుండి, దేవుని వాక్యమునకు ఇప్పుడు మనలను త్రిప్పుచున్నాడు.

మనము నమ్మునట్లుగా, మన హృదయములో నున్న విత్తనము నుండి దేవుని రూపాంతర పరుచు శక్తిద్వారా. దేవుని కుమారులు మరియు కుమార్తెలుగా మనము నూతన పర్చబడుదుము గాక! తండ్రి, ప్రజల కొరకు మీకొరకు ఇది నా ప్రార్ధనయైయున్నది. యేసు నామములో ఆమేన్.


Reference:

1. “ఎత్తబడుట” పేరా. 65. 129-130, 141, 152 (పేజి. 14, 29, 32)
2. “సంపుర్ణత” (62-1230వీ) పేజి. 35. “0
3. రంగులు పూసికొనిన యెజెబెలు “పేరా. జు. 44.
4. ఇశ్రీయు కాదేషు బర్నేయ వద్ద” పేరా. 79.
5. “అయ్యా, మాకు తండ్రిని చూపించండి” (53-0907రీ
6. ఆయన వాక్యమును ఋజువు చేయుట, పేరా. 105-106.
7. తునాతునకలైన ప్రపంచము (63-1127) పేరా. 146.
8. దేవుడు బయలుపర్చిన మర్మము క్రీస్తే. పేజి. 37-38.
9. ఈస్టరు ముద్ర. పేజి. 18.
10. పట్టుదమ(63-0113) పేరా. జు. 71.
11. వధువును ఎన్నుకొనుట. పేరా. 203
12. గిలాములో గుగ్గిలము. (59-1124) పేరా. జు. 6.
13. బూరల పండుగ. పేరా. 270.



Translated by: pastor. DANIEL KASTUPALLI,

KRISHNA DIS. ,ANDHRA PRADESH,

INDIA.